01ATP19_01ATP19.qxd 19-03-2024 PM 11:21 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 20 మార్చి 2024 పేజీలు : 04

# శంభో శంకరా..!!



- వైభవంగా చంద్రమౌళీశ్వరస్వామి మహా రథోత్సవం
- సాంప్రదాయ బద్ధంగా కొనసాగిన రథోత్సవ కార్యక్రమాలు
- వేలాదిగా హాజరైన భక్తజనం-భారీ పోలీస్ బందోబస్తు
- 50 నిమిషాలపాటు ఏకధాటిగా కొనసాగిన రథోత్సవం
- రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ నేత వై.మధుసూదన్‌రెడ్డి



రథోత్సవంలో పాల్గొన్న పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి, ఉత్తరాధికారి జగద్గురు కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ తదితరులు

**ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన ఉరవకొండ పట్టణంలోని గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామివార్ల మహా రథోత్సవం స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ దశమి మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. మహా రథోత్సవం సందర్భంగా ఉదయం నుండి చంద్రమౌళీశ్వరునికి, గవిసిద్దేశ్వరునికి, తొలి పీఠాధిపతి కర్తృ కరిబసవస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం సాంప్రదాయం ప్రకారం చంద్రమౌళీశ్వరుడి ఉత్సవమూర్తిని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గవిమఠం సంస్థానం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ నేత వై.మధుసూదన్‌రెడ్డి, యువనేత వై.అవినాష్‌రెడ్డి తదితరులు వెంటరాగా

మిగతా 2లో...




రథం లాగుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి




రథం లాగుతున్న కాంగ్రెస్ సీనియర్ నేత వై.మధుసూదన్‌రెడ్డి, రథం ముందు సంప్రదాయ పూజల నిర్వహిస్తున్న దృశ్యం

# టిడిపి రాజకీయం గరం..గరం..

- తేలని అనంతపురం అర్బన్ టికెట్..
- గుంతకల్లు టికెట్‌పై నాన్చుడు ధోరణి
- ఎంపి టికెట్లపై లీకులు



భావన కొండవీటి



ఎద్దుల లలిత్



ప్రభాకర్‌చౌదరి



దగ్గుపాటి ప్రసాద్



కెఎం జకీవుల్లా

**అనంతపురం, మార్చి 19 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశంలో టికెట్ల సస్పెన్షన్ కొనసాగుతోంది. ఇదిగో అదిగో అంటూనే వాయిదా పడుతూనే ఉంది. అనంతపురం అర్బన్ శాసనసభ స్థానానికి అభ్యర్థి ఎవరన్నది తెలియడం లేదు. గుంతకల్లు శాసనసభ స్థానానికి గుమ్మనూరు జయరామ్ పేరు ఖరారైందని చెబుతున్నప్పటికీ అధికారికంగా ప్రకటించకుండా టిడిపి అధిష్టాన వర్గం నాన్చుతోంది. ధర్మవరం శాసనసభ స్థానం పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించే అవకాశం ఉందని బిజెపి అభ్యర్థిగా గోనుగుట్ల సూర్యనారాయణ పేరు ఖరారు అయ్యే అవకాశం ఉందని బలంగా ప్రచారం జరుగుతున్న ప్పటికీ అది కూడా అధికారికంగా ప్రకటించకపోవడంతో సస్పెన్స్ కొనసాగుతోంది. జిల్లాలోని అనంతపురం, హిందూపురం లోక్ సభ స్థానాలకు అభ్యర్థులు ఎవరన్నది కూడా తేలడం లేదు. అనంతపురం లోక్ సభ స్థానానికి జెసి పవన్‌రెడ్డి, హిందూపురం లోక్ సభ స్థానానికి బికె.పార్థసారధి పేరు ఖరారైందని పచ్చ మీడియాలో ప్రచారం జరిగింది. అయితే అది కూడా లీకులు మాత్రమేనని ఇంకా అధికారికంగా ఏమి ప్రకటిస్తారో తేలడం లేదు. అనంతపురం అర్బన్ శాసన సభ స్థానాన్ని జనసేనకు కేటాయిస్తారని అందులో భాగంగా టిసి వరుణ్ లేదా మరో మహిళా నాయకురాలి పేరు జనసేన తరుపున టికెట్టు ఇచ్చే అవకాశం కనిపిస్తోందని బలంగా ప్రచారం జరిగింది. తాజాగా అనంతపురం అర్బన్ స్థానాన్ని జనసేనకు బదులు తెలుగుదేశం వారికే టికెట్లు ఇస్తున్నారని గత నాలుగైదు రోజులుగా ప్రచారం జరుగుతోంది. జనసేనకు పొత్తులో భాగంగా సీట్లు తగ్గాయని, తద్వారా అనంతపురం అర్బన్‌స్థానాన్ని వదులు కున్నట్లు టిడిపి వర్గాలు బలంగా ప్రచారం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అనంతపురం అర్బన్ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరుపున ఐదు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరి ముందంజలో ఉన్నారు. గతంలో మున్సిపల్ ఛైర్మన్‌గా, ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవంతోపాటు రాజకీయాల్లో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నారు. ఈ ఎన్నికల్లో టికెట్ తెచ్చుకుని బరిలో నిలబడాలని ప్రభాకర్ చౌదరి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. టిడిపి సీనియర్ నాయకుడు గడ్డం సుబ్రహ్మణ్యం కుమారుడు ఎద్దుల లలిత్ కూడా అనంతపురం అర్బన్ స్థానానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గడ్డం సుబ్రహ్మణ్యం దివంగత టిడిపి నేత పరిటాల రవీంద్ర ఉన్నప్పుడే టిడిపిలో చురుగ్గా పని చేశారు. తాను పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా తన కుమారుడికి టికెట్ ఇవ్వాలని సుబ్రహ్మణ్యం కోరుతున్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు కెఎం.సైఫుల్లా కుమారుడు టిడిపి నాయకుడు కెఎం.జకీవుల్లా కూడా అర్బన్ టికెట్ రేసులో ఉన్నారు. అనంతపురం అర్బన్ స్థానంలో ముస్లిం మైనార్టీలు ఎక్కువగా ఉన్నందున పార్టీకి తమ కుటుంబం చేసిన గుర్తింపుగా టిడిపి టికెట్ ఇవ్వాలని జకీవుల్లా కోరుతున్నారు. అదే విధంగా బలిజ సామాజిక వర్గానికి చెందిన విద్యావేత్త భావన కొండవీటి కూడా టికెట్ రేసులో ఉంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పని చేసి భావన కొండవీటి తగిన గుర్తింపు తెచ్చుకుంది. భావన కొండవీటి కమ్మ సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకుడు సుధాకర్‌నాయుడుకి సతీమణి అవుతారు. బావన కొండవీటి ఉన్నత చదువులు చదివి ఎస్‌కె యూనివర్సిటీలో పొలిటికల్‌సైన్స్, ఇంగ్లీష్ లిటరేచర్, న్యాయ శాస్త్రంలో పిజి చేయడం విశేషం. పారిశ్రామిక వేత్త దగ్గుపాటి ప్రసాద్ కూడా అనంతపురం అర్బన్ టికెట్ రేసులో ఉన్నారు. హైదరాబాద్ తదతర ప్రాంతాల్లో దగ్గుపాటి ప్రసాద్‌కు పరిశ్రమలు ఉన్నాయి. రాప్తాడు మండలానికి చెందిన దగ్గుపాటి ప్రసాద్ 2014 నుంచి 2018 వరకు టిడిపి తరుపున గెలిచి రాప్తాడు ఎంపిపిగా పని చేసిన అనుభవం ఉంది. ఈ విధంగా అనంతపురం అర్బన్ స్థానానికి టిడిపితరుపున పలువురు నేతలు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. అనంతపురం అర్బన్ స్థానానికి వైసీపీ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి టికెట్ ఇచ్చిన నేపథ్యంలో టిడిపికి ఎవరికి టికెట్ ఇస్తారో అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇదే విధంగా గుంతకల్లు శాసనసభ స్థానానికి టిడిపి తరుపున గుమ్మనూరు జయరామ్‌పేరు దాదాపు ఖరారైందని ప్రచారం ఉన్నప్పటికీ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్ర గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి తదితరులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ధర్మవరం శాసనసభ స్థానానికి బిజెపి తరుపున గోనుగుంట్ల సూర్యనారాయణ పేరు ఖరారైందని బలంగాప్రచారం జరుగుతున్నప్పటికీ టిడిపి తరుపున యువనాయకుడు పరిటాల శ్రీరామ్, జనసేన తరుపున చిలకం మధుసూధన్‌రెడ్డిలు గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. బుధవారం ధర్మవరం పట్టణంలో జనసేన తరుపున చిలకం మధుసూధన్‌కు టికెట్ ఇవ్వాలని ర్యాలీ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.



## అనంతపురం జిల్లాలో మార్చి 31,ఏప్రిల్ 1 తేదీల్లో జగన్ పర్యటన

**అనంతపురం, మార్చి 19 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లాట ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి అభ్యర్థుల తరపున చేపట్టబోయే బస్సు యాత్ర వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 31వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం,రాయదుర్గం,కళా్యణదుర్గం నియోజకవరా్గల్లో ఏప్రిల్ ఒకటో తేదీన హిందూపురం-కళ్యాణదుర్గం వయా మడకశిర, పెనుకొండ,హిందూపురం నియోజకవర్గాల్లో బస్సుయాత్ర విజయవంతం కోసం ఆయన నియోజకవర్గ వైసిపి అభ్యర్థులు, నాయకులు సన్నాహాలు చేయాలని సమాలోచన చేస్తున్నారు.

# శ్రీవారి సంబరానికి శ్రీకారం

**నేడు నరసింహుని కళ్యాణోత్సవం**

- ఖాద్రీషుని బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



అంకురార్పణ చేస్తున్న అర్చకులు

**కదిరి, మార్చి 19 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు మంగళవారం రాత్రి అంకుర్పాణకు శ్రీకారం చుట్టారు. యాగశాలలో శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. పక్షం రోజులపాటు సాగే ఈ ఉత్సవాలకు ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని అష్టదిగ్బకులను వేడుకోవడం, ఉత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానించి అంకురార్పణ అంటారు. యాగశాలల్లో పుణ్యావచనం నిర్వహించి శ్రీవారి ఆలయంలో స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన విశ్వకేషుని సర్వాంగ సుందరంగా అలంకరించి విశేష సమర్పణ చేసి, అనంతరం ఆలయ మర్యాదలకు ధీటైన దిక్కునకు వెళ్లి ఉత్సవాలకు ప్రారంభ సూచిగా విశ్వశేషుల సమక్షంలో ప్రధానాచార్యులు భూమాత అనుగ్రహం కోసం భూమాతకు విశేష ఆరాధన చేశారు. భక్తి శ్రద్దలతో మట్టిని సేకరించి, యాగశాలకు చేరుకున్నారు. ప్రధానాచార్యులు బ్రహ్మస్థానంలో ఉండి విశేష ఆరాధనలు చేశారు. ఈ సందర్భంగా యాగశాలలు నిత్యాగ్నహోత్రాన్ని వెలిగించారు. ఉత్సవాలు ముగిసే వరకు వెలుగుతూనే ఉంటుంది. కళ్యాణం నాటి నుంచి

మిగతా 2లో...

# హిందూపురం ఎంపి అభ్యర్థి నేనే

- ❖ బహిరంగసభలో శ్రీపరిపూర్ణానందస్వామి ❖ బైకు ర్యాలీలో రెపరెపలాడిన కాషాయ జెండాలు



ద్విచక్రవాహన ర్యాలీ దృశ్యం



అభివాదం చేస్తున్న శ్రీపరిపూర్ణానందస్వామి

**హిందూపురం, మార్చి 19 ప్రభాతవార్త**

జయహో హిందూపురం పార్లమెంట్ పేరుతో బిజెపి నేత, కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పట్టణంలో ద్విచక్రవాహన ర్యాలీ జరిగింది. వందలాది వాహనాల్లో యువకులు కాషాయ జెండాలు కట్టుకుని శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగసభలో స్వామి ప్రసంగిస్తూ హిందూపురం పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్నది నేనే అని ప్రకటించారు. అన్ని రంగాల్లో పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ప్రధాని మోడి, అమిత్‌షా నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతోందని హిందూపురాన్ని కూడా అంతే స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. అంతకుముందు శ్రీసూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత ర్యాలీ ప్రారంభమైంది. బెంగుళూరు రోడ్డు, మెయిన్‌బజార్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. మార్గమధ్యంలో శ్రీవాల్మీకి, పొట్టి శ్రీరాములు, మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ బోర్డు సభ్యులు రమేష్‌రెడ్డి, విహెచ్‌పి జిల్లా గౌరవాధ్యక్షులు చారుకీర్తి, సీనియర్ నేత సురువు రామాంజనేయులు, బిజెపి అధ్యక్షులు నాగేష్, జనార్థన్, ఎస్‌టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్, వారధి ట్రస్ట్ నిమ్మకాయల రాము, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంలో తెదేపా జెండా ఎగరవేస్తాం: కాలవ



ప్రచారం నిర్వహిస్తున్న తెదేపా అభ్యర్థి కాలవ

**డి.హీరేహాళ్, మార్చి 19 ప్రభాతవార్త:**

ఈ సార్వత్రిక ఎన్నికల్లో రాయదుర్గం నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో విజయం సాధించి తెలుగదేశం జెండా ఎగరవేస్తామని మాజీ మంత్రి, తెదేపా పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివవాసులు ధీమా వ్యక్తం చేశారు. ముందుగా కల్యం గ్రామంలో తెదేపా తమ్ముళ్లు తమ నాయకుడు కాలువను భారీ గజమాలతో సత్కరించారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని కల్యం గ్రామంలో తెదేపా నాయకుడు తిప్పేస్వామి, మండల తెదేపా కన్వీనర్ హనుమంతరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టి గడపగపడకు వెళ్లి తెదేపా సూపర్ సిక్స్ పథకాలను తెలిపి కరపత్రాలను పంచి తెదేపాకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఓ పక్క సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అరాచక, విధ్వంసం ఇక్కడ రాయదుర్గంలో అవినీతి, అసమర్థత పాలన కొనసాగిస్తున్నారని కాలవ విమర్శిలు గుప్పించారు. గడిచిన ఐదఉ సంవత్సరాల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి లేదు, వ్యవసాయ రంగానికి చేయూతలేదు, వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయింది, ఆర్థించిన సహాయం చేసే నా అప్పుడే లేదు దీంతో రైతులు, రైతు కూలీల్లో ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందని కాలవ తెలిపారు. నేడు తాము ఏ గడపకు వెళ్లినా, ఏ వ్యక్తిని కదిరించినా మీరు ఎమ్మెల్యేగా గెలవాలి, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్న ప్రజా బలం మా కుందని, ప్రజలు తెదేపాకు బాసటగా నిలుస్తున్నారని, ఈ క్రమంలో నేడు డి.హీరేహాళ్ మండలంలోని కల్యం గ్రామంలో ప్రజలు తండోపతండాలుగా కదిలి వచ్చి ఆశీర్వదిస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబునాయుడు నాయకత్వాంపై మొగ్గు చూపుతున్నారని చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతో రైతులకు, వ్యవసాయ కూలీలకు, మహిళలకు, యువతకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతోందని విశ్వసిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులు సిద్ధలింగప్ప, ఎంపిటిసిలు గంగాధర, మొండి మల్లికార్జున, మాజీ ఎంపిటిసిలు రాజు, గుండ్లపల్లి వెంకటేశులు, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ రామాంజినేయులు, మాజీ మండల కన్వీనర్ మాకాశి వెంకటేశులు, ఆపార్టీ శ్రేణులు, న్యాయవాధి రామక్రిష్ణ, వేమారెడ్డి, మాజీ సర్పంచులు పరమేశ్వర, వెంకటేశులు, హనుమంతప్ప, సోమనగౌడు, తిమ్మారెడ్డి, వెంకటస్వామి, గోవిందరెడ్డి, కనిగిరి వన్నూరుస్వామి, శెట్టి తిప్పేస్వామి, బొంద్రాయి వెంకటేశులు, వంద్రప్ప, రాజా, భీమలింగ, శంకర్, రాజశేకర్, నరసింహ నాయక్, తాయప్ప, బిబిఆర్ రాము, మంజునాథ, దుర్గయ్య, గూళెప్ప, తిప్పారెడ్డి, బలరామిరెడ్డి, హనుమంతరెడ్డి, చిత్రయ్య, బొమ్మన, కురిహిన శెట్టి రాష్ట్ర సంఘం అధ్యక్షులు టంకశాల హనుమంతు, మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, పుట్టప్పగారి శివ, ట్రైలర్ టిడిపి కృష్ణ, విజయ్‌కుమార్, గాజుల వెంకటేశులు, గొల్ల లోకేష్, ఫృథ్వీ, వినాయక తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో కాలవను సత్కరిస్తున్న తమ్ముళ్లు

# సీయం భద్రతా నిర్లక్ష్యంపై విచారణకు ఆదేశం

- ఈనెల 14న సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కొనకొండ్ల పర్యటనలో ఘటన
- విచారణ అనంతరం భద్రతా వైఫల్యంపై ఎవరిపై వేటు పడనుందో?

**ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి హెలిక్యాప్టర్ ల్యాండింగ్ సమయంలో అక్కడ నిర్లక్ష్యంగా పడేసిన చీపురు ఒకటి గాల్లోకి లేచిన ఘటనపై సమగ్ర విచారణ జరుపాలని ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాతృమూర్తి వై.లలితమ్మ అనారోగ్యంతో మృతి చెందగా అమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించడానికిగాను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 14న నంద్యాల జిల్లా బనగానపల్లెలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసిన అనంతరం ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో మధ్యాన్నం 2.20 గంటలకు వ జ్రకరూరు మండలం కొనకొండ్లకు చేరుకున్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌పై సీయం ప్రయాణిస్తున్న హెలిక్యాప్టర్ ల్యాండింగ్ సమయంలో హెలిప్యాడ్‌వద్ద పడేసిన చీపురు ఒకటి అమాంతం గాల్లోకి లేచింది. దీంతో పైలట్ చాకచక్యంగా హెలిక్యాప్టర్‌ను ల్యాండ్ చేశారు. ఈ ఘటన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో సీఎంఓ స్పందించి సమగ్ర విచారణ చేసి నివేదిక అందించాలని హెలిప్యాడ్ నిర్మాణ బాధ్యతలు నిర్వహించిన ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించింది. సీయం పర్యటన సమయంలో కనీస జాగ్రత్తలు పాటించకపోయిన ఫలితంగా చీపురు గాల్లోకి లేచి హెలిక్యాప్టర్ రెక్కలను తాకివుంటే ప్రమాదం జరిగి ఉండేదని తెలుస్తోంది. భద్రతా వైఫల్యంపై ఎవరిపై వేటు పడను ందో వేచి చూడాల్సి ఉంది.



హెలిక్యాప్టర్ ల్యాండింగ్ సమయంలో హెలిప్యాడ్ వద్ద చీపురు పైకి లేస్తున్న దృశ్యం (వృత్తంలో)

02ATP27_02ATP27.qxd 19-03-2024 PM 11:22 Page 1



## సంక్షేమ పథకాలే వైసీపీ గెలిపిస్తాయి....మెట్టు

రాయదుర్గం, మార్చి 19 ప్రభాతవార్త:



ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు...

గత ఐదేళ్లుగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సమ క్షేమ పథకాలే ఈ ఎన్నికల్లో వైసీపీని గెలిపిస్తాయని రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 16వ వార్డు లో వార్డు కౌన్సిలర్, స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ పథకాల బ్రోచర్‌ను ఇంటి ఇంటికి అందించి ఓటరును అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కావాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. వచ్చే ఐదేళ్లల్లో కూడా సంక్షేమ పథకాలతోపాటు రాయదుర్గం నియోజకవర్గం రైతులకు, గార్మెంట్ పరిశ్రమకు, కార్మికులకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతామని అన్నారు. గతంలో కాలవ శ్రీనివాసులు మంత్రిగా ఉండి రాయదుర్గంకు ఏమీచేసింది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, నాయకులు పొరాళ్ల శివకుమార్, వైస్ ఛైర్మెన్లు శ్రీనివాసులయాదవ్, వలీబాషా, కౌన్సిలర్లు సంజీవ, శ్రీనివాస్‌రెడ్డి, ఇస్మాయిల్, దివాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించొద్దు... ఎస్సై

డి.హీరేహాళ్, మార్చి 19 ప్రభాతవార్త:



ఎన్నికల నియమావళి పై గ్రామస్థులకు వివరిస్తున్న ఎస్సై

ఎన్నికల నియమాలను సంబంధించిన నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం రాత్రి డి.హీరేహాళ్ మండలం తిమ్మాలాపురం గ్రామాన్ని ఎస్సై సందర్శించి గ్రామస్థులతో గ్రామ సభ నిర్వహించి ఎన్నికల నియమావళి నిబంధనలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చెప్పారు. అంతేకాకుండా ఎన్నికల నియమావళి గురించి, మహిళా చట్టాల గురించి, రోడ్డు భద్రత నియమాలు గురించి, చైల్డ్ మ్యారేజ్ గురించి గ్రామ సభలో ప్రజలకు తెలియజేశారు.

## వాహనాల బహిరంగ వేలం

బ్రహ్మసముద్రం మార్చి 19 ప్రభాతవార్త,

మండలంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ 7 వాహనాలను బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు యస్ఐ పరశురాముడు తెలిపారు. వేలంలో పాల్గొనాలనుకొనేవారు డిపాజిట్ 3వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని అన్నారు. వేలంలో పాల్గొనేవారువారి అధార్‌కార్డు తీసుకొని రావాలని ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## చెక్‌పోస్టుల్లో ప్రతి వాహనంను చెక్‌చేయండి

బ్రహ్మసముద్రం మార్చి 19 ప్రభాతవార్త,



రికార్డులు పరిశీలిస్తున్న సిఐ

మండంలోని ఎరడికెర చెక్‌పోస్టును రూరల్ సిఐ నాగరాజు యస్ఐ పరశురామునితో కలిసి బుధవారం తనిఖీ చేశారు ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ప్రతి వాహనంను చెక్‌చేసి రికార్డులు సరిగా వున్నాయాలేదా అన్న విషయంతో పాటు అక్రమంగా డబ్బులు, మధ్యం తరలిస్తున్నారాఅని పరిశీలించాలని సిబ్బందికి తెలియజేశారు. వాహనదారులను చెక్‌చేసేముందు వీడియోలు, ఫోటోలు తీసుకొని వుంచుకోవాలని తెలియజేశారు.

## ఇంటింటా తెలుగుదేశం ప్రచార కార్యక్రమం

శెట్టూరు, మార్చి 19 ప్రభాతవార్త



టిఆర్.తిప్పేస్వామి

కళ్యానదుర్గం నియోజకవర్గం కూటమి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకి మద్దతుగా శెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో సాయంత్రం 3:00 గంటలకు ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సతీమణి అమిలినేని రమాదేవి, వారి కుటుంబ సభ్యులు, ప్రచారంలో నిమిత్తమై పాల్గొంటారని మండల అధ్యక్షులు టిఆర్.తిప్పేస్వామి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జన సైనికులు, బాజాపా నాయకులు, కార్యకర్తలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, ప్రస్తుత సర్పంచులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ప్రజంట్ ఎంపిటిసిలు మండల పంచాయితీల్లోని గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘాలు వివిధ హోదాలలో ఉండే నాయకులు, కార్యకర్తలు, పంచాయితీ గ్రామప్రజలు అందరూ కచ్చితంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్డిటి సంస్థపై బీజేపి కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

**- ఆర్డిటీని కాపాడుకోవడమే మాధ్యేయం ఎస్సీ,ఎస్టీ జేఏసి**

కంబదూరు,మార్చి 19,ప్రభాతవార్త:



నిరసన తెలుపుతున్న దృశ్యం

అనంతపురం కరువు జిల్లాలో బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలచిన ఆర్డిటీ సంస్థపై బీజేపి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఎస్సీ, ఎస్టీ జేఏసి దలిత గిరిజన సంఘాలు పేర్కొన్నాయి. కంబదూరు మండల కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ జేఏసి మండల అధ్యక్షుడు డాబా రమేష్ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టుకు చెందిన ఎఫ్‌సిఆర్ఏను రెనివల్ చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని విద్య, వైద్యం సమాజిక రంగాల్లో నిరుపేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్డిటీ సంస్థకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రజలంత ఐక్యంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ నడుంబిగించి అయా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలపాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికే జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి గారు నిరసన దీక్ష చేయడం జరిగిందన్నారు. అదే బాటలో గ్రామీణ ప్రాంతాలలోని ఎస్సి, ఎస్టీ, బీసి, మైనార్టిల కేంద్ర ప్రభుత్వం ఆర్డిటీకి నిలుపుదల చేసిన దాతలు నిధులు దక్కించుకోవడానికి ఉద్యమం చేయాలన్నారు. పేద ప్రజల కోసమే అనేక సేవా కార్యక్రమాలు చేసిన పాధర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలను మరచిపోరాదన్నారు, దలిత గిరిజనులు మరింత అభివృద్ధి చైతన్యం రావాలంటే ఆర్డిటీతోనే సాధ్యమన్నారు. అందుకే ఆర్డిటీని కాపాడుకోవడం మనందరి బాధ్యత కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జేఏసి ఉపాధ్యక్షులు గోపాల్, ప్రధాన కార్యదర్శి నాగరాజు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం...

డి.హీరేహాళ్, మార్చి 19 ప్రభాతవార్త:



గడప గడపకు కార్యక్రమంలో మెట్టు విశ్వనాథ్‌రెడ్డి...

వైకాపా అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తోనే అభివృద్ధి, మార్పు సాధ్యమని మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన డి.హీరేహాళ్ మండల కేంద్రంలో వైకాపా శ్రేణులతో కలిసి గడప గడపకు వైకాపా కార్యక్రమం నిర్వహించి అభివృద్ధి ఓటు వేయాలని కోరారు. మన జగనన్న రాయదుర్గం నియోజకవర్గం కు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా మెట్టు గోవిందరెడ్డిని ఎన్నికల బరిలో నిలిపారని అర్హులైన అన్ని సామాజిక వర్గాల ప్రజల అభివృద్ధికి నవరత్నాలతో సంక్షేమ పథకాలు అందించాలని మీరు అన్ని రంగాలందు మరింత అభివృద్ధి చెందాలంటే ఈ సార్వత్రిక ఎన్నికల్లో మెట్టుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రాభివృద్ధి తోపాటు ఆయా వర్గాల సామాన్య ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడాలంటే సీఎం జగనన్నతోనే అదే సాధ్యమని మరోసారి జగన్ మోహన్‌రెడ్డి సీఎం కావాలని, రాయదుర్గంలో మెట్టు ఎమ్మెల్యేగా గెలవాలని మీరందరూ కోరుకుంటూ ఓటు వేయాలని ఆయన తెలిపారు. ప్రతిపక్ష నాయకుడిగా గతంలో పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్ని నవరత్నాలతో నెరవేర్చడం జరిగిందని ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎంకు అండగా నిలవాల్సిన సమయం అసన్నమైందని ఆయన గడప గడపకు కార్యక్రమంలలో ఓటర్లకు వివరించారు. ముందుగా వైకాపా శ్రేణులు మెట్టు విశ్వనాథ్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మి, జడ్పిటిసి హసీనాబాను, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజునాయక్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, విద్యాకమిటి ఛైర్మెన్ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాసీం పీర, సింగాడి మంజునాథ, నాగయ్య, నల్లబండ్ల వంద్రప్ప, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.



మెట్టు విశ్వనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న వైకాపా కార్యకర్తలు...

## కాలవ శ్రీనివవాసులు గెలుపుకు సహకరించండి....

రాయదుర్గం రూరల్, మార్చి 19 ప్రభాతవార్త:



ప్రచారం నిర్వహిస్తున్న కాలవ భరత్

నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు గెలుపునకు సహకరించాలని కాలవ భరత్ కోరారు. సోమవారం మండలంలోని జుంజిరాంపల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కాలవ భరత్ మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నాయకులకు పట్టం కట్టాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, రాయదుర్గం నియోజకవర్గంలో కాలవ శ్రీనివాసులు గెలుపునకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తమ వంతు సహాయసహకారాలు అందించాలన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిందన్నారు. సైకో పాలనకు బాయ్‌బాయ్ చెప్పి సైకిల్ పాలనను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు, టిడిపి సర్పంచ్ వన్నూరుస్వామి, నాయకులు ఆవులదట్ల రామస్వామి, కదరంపల్లి సోమశేఖర్ తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆంబులెన్స్ బోల్తా... ముగ్గురికి గాయాలు...



బోల్తాపడిన అంబులెన్స్







గాయాలపాలైన బాధితులు..

రాయదుర్గం, మార్చి 19 ప్రభాతవార్త:

గుమ్మఘట్ట మండలంలోని మారెంపల్లి గ్రామం వద్ద అనంతపురం-రాయదుర్గం ప్రధాన రహదారిలో మంగళవారం ప్రైవేటు ఆంబులెన్స్ బోల్తాపడింది. ఈ సంఘటనలో ఆంబులెన్స్‌లో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాయదుర్గం పట్టణంలో నివసిస్తున్న రేణుకప్ప అనే వ్యక్తి తన కూతురికి ఆరోగ్యం బాగలేక పట్టణంలోని ఓ ప్రైవేటు అంబులెన్స్‌లో మంగళవారం ఉదయం అనంతపురం తీసుకెళ్లారు. అక్కడ చికిత్స చేయించుకుని మంగళవారం మధ్యాహ్నం 2.30గంటల సమయంలో తిరిగి రాయదుర్గంకు వస్తుండగా మారెంపల్లి వద్ద టైర్ పగిలి అంబులెన్స్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అంబులెన్స్‌లో ఉన్న రేణుకప్ప, అతని భార్య లక్ష్మి, కూతురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నారు. అయితే రేణుకప్ప కూతురు దీపిక పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

## కర్ణాటక సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేసిన ఆర్‌డిఓ



చెక్ పోస్టును తనీఖి చేస్తున్న దృశ్యం

కంబదూరు, మార్చి 19, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఆంధ్ర, కర్ణాటక అంర్గత చెక్ పోస్టును మంగళవారం కళ్యాణదుర్గం డివిజన్ ఆర్‌డిఓ వాణి సుస్మిత ఆకస్మికంగా తనఖీ చేశారు. ఎన్నికల నియమ నిబంధనలు అనుసరించి రాష్ట్ర సరిహద్దు దాటి వస్తున్న అక్రమ మధ్యం, డబ్బు ఇతరత్ర ప్రలోభాలకు గురిచేసే వస్తువులను తరలివస్తే వాటిని స్వాధినం చేసుకోని కేసు నమోదు చేయాలని అమే అక్కడున్న సిబ్బందిని అదేశించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంగిస్తే ఎంతటి వారైన సరే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని అమే అన్నారు, కావున రాజకీయ పార్టీల నాయకులు సహకరించి ఎన్నికల కోడ్‌ను పటిష్టపరచాలని అమే కోరారు.

## కల్లూరులో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం

లేపాక్షి, మార్చి 19 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎంహెచ్ ఇనాయతుల్లా

మండలంలోని కల్లూరు గ్రామంలో ఎంహెచ్ ఇనాయతుల్లా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంహెచ్ ఇనాయతుల్లా పోటీ చేస్తున్నారన్నారు. ఎంహెచ్ ఇనాయతుల్లా మాట్లాడుతూ గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను హిందూపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో వుంటానని తనను ఆశీర్వదించాలని కల్లూరు ప్రజలను కోరారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కల్లూరు సుబ్బారావు పుట్టిన గడ్డ నుండి తాను ఎన్నికల ప్రచారం ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు కదిరప్ప, జిల్లా ఏపిసిసి సభ్యులు శ్యామ్‌కిరణ్, కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షుడు రామాంజినేయులు, హిందూపురం నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు హనుమంతరాయుడు, లేపాక్షి ఎస్‌సి సెల్ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు గంగాధరప్ప, కల్లూరు పంచాయతీ కన్వీనర్ నాగిరెడ్డి, నాయకులు మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కర్ణాటక మధ్యం స్వాదినం

కంబదూరు,మార్చి 19,ప్రభాతవార్త:



మద్యం పట్టుకున్న దృశ్యం

మండల కేంద్రంలో అక్రమంగా కర్ణాటక మధ్యం విక్రయిస్తున్న మురళి అనే వ్యక్తి వద్ద నుంచి 62 టెట్ర ప్యాకెట్లను స్వాధినం చేసుకోని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అంజనేయులు మాడియాకు తెలిపారు. రాబడిన సమాచారం మేరకు దాడి చేసి కర్ణాటక మద్యం పట్టుకున్నట్లు వెల్లడించారు.

## ఇంటింటా తెలుగుదేశం

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 19 ప్రభాతవార్త



ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కళ్యాణ దుర్గం మండలం మానిరేవు పంచాయితీలో గల ఒబులాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులు విస్తృత స్థాయిలో ప్రచారంలో భాగంగా మండల అధ్యక్షులు గోళ్ల వెంకటేష్, పాపంపల్లి రామాంజినేయులు, కొల్లాపూర్ అప్ప బాదన్న కుమారుడు రమేష్, ప్రియాంక, తిమ్మప్ప, ఎం.కొండాపురం ఏకగ్రీవ సర్పంచు లాల్ కృష్ణ, అచ్చుపల్లి తిప్పయ్యస్వామి, వై.సుధాకర్‌నాయుడు, నాగార్జున, బాలా లోకేష్ యాదవ్, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జొన్నసప్ప ఇగురు తిని 49 గొర్రెలు మృతి

బెలుగుప్ప, మార్చి 19 ప్రభాతవార్త



చనిపోయిన గొర్రెల మంద



పరిశీలిస్తున్న డాక్టర్ రమేష్

మండల పరిధిలోని గంగవరం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి నమయంలో బళ్లారి గొర్రెల మందలతో గంగవరం గ్రామ పొలాల్లో గొర్రెలను రాత్రి వేళల్లో ఉంచుకున్నారు. ఉదయాన్నే ఆ పొలాల్లో ఎండిన జొన్న సొప్ప ఇగురు తిని కడుపు ఉబ్బరంతో అక్కడికక్కడే మృతి చెందాయని డాక్టర్ రమేష్ తెలిపారు. ఈ జొన్న సొప్పలో హైడ్రోజన్ సైనైడ్ అనే విష పదార్థం ఉంటుందని తెలిపారు. వీటిని చూడటానికి కళ్యాణదుర్గం వైఎస్ఆర్ స్టేట్ సెక్రెటరీ తిప్పేస్వామి, ఎంపిపి పెద్దన్నలు పరిశీలించారు. వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం వచ్చే విధంగాచేస్తామన్నారు. అందులో భాగంగా కనీసం 8 లక్షలు ఆర్థిక నష్టం జరిగిందని, పశువైద్యాధికారి గొర్రెల కాపర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపర్లు, వైద్యులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీవార్లకు తిరుమంజన స్నపనం (మహాభిషేకం) పూజలు

గుంతకల్లు అర్బన్, మార్చి 19 ప్రభాతవార్త



శ్రీ సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వార్లకు తిరుమంజన స్నపనం (మహాభిషేకం) పూజాకార్యక్రమం.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీస్వామి వారి ఆరాధ్యదైవమైన శ్రీరామచంద్రమూర్తి వారి తిరు(జన్మ)నక్షత్రమైన పునర్వసు నక్షత్రమాస మహోత్సవంను పురస్కరించుకుని శ్రీ సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వార్ల ఉత్సవమూర్తులకు తిరుమంజన స్నపనము (మహాభిషేకం) శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళవారం ఆలయ పరిధిలోని శ్రీవారి యాగశాలలో దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో ఆలయ వేదపండితులు, అర్చకబృందంల సంయుక్తంగా శ్రీస్వాముల వారి ఉత్సవమూర్తులకు తిరుమంజన స్నపనము (పంచామృత, విశేష పూజాద్రవ్యములతో మహాభిషేకం)ను నిర్వహించి ప్రత్యేక అలంకరణలతో పుష్పమాల, తులసీమాలలతో అలంకరించి విశేషపూజలు నిర్వహించారు.

## శ్రీవారి సంబరానికి శ్రీకారం



**మొదటి పేజి తరువాయి...** ఉత్సవాలు ముగిసే వరకు శ్రీవారు యాగ శాలలోనే కొలువు దీరుతారు. పుట్టమన్ను సేకరించి యాగ శాలలు, నవధాన్యాలను వలక పోస్తారు. ఇందులో మొలకలు ఏ దిక్కున ఎక్కువ వస్తాయో ఆ వైపు పంటలు భాగా పండుతాయన్నది భక్తుల నమ్మకం. అంకురార్పణ అనగా ప్రకృతి ఆరాధన, ప్రకృతి అనగా భూదేవి,



శ్రీ ఏపని ప్రారంభించాలన్నా మొదట స్త్రీని పూజించి కార్యక్రమంలో భాగస్వామిని చేయడం పూర్వం నుంచి వస్తున్న ఆచారం అని ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు తెలియజేశారు. మొదటి రోజు కార్యక్రమం వేద మంత్రోచ్చారణలు మధ్య సాగింది.

**నేడు కళ్యాణోత్సవం :** బహ్మోత్సవాలలో కీలక ఘట్టమైన శ్రీ లక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవం బుధవారం ఆలయ ప్రాంగణంలో కన్నుల పండువగా నిర్వహించనున్నారు. అతకు ముందు ఉదయం ధ్వజారోహనలు గావిస్తారు. ఉత్సవాలకు అధిపతి అయిన గరుడేశ్వరుడు ధ్వజారోహణం గావించడమే ఈ వేడుక. గరుడేశ్వరుడు ఉత్సవాలు ముగిసే వరకు అలాగే ఉంచి తీర్థవాది రోజున అవరోహణ గావిస్తారు. ఈ వేడుకలను తిలకించడానికి వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. తొలుత యాగ శాల నుంచి శ్రీవారి అమ్మవార్లను వేర్వేరుగా పల్లకిలో కళ్యాణ మండపానికి తీసుకొస్తారు. వేద పండితులు, మంత్రోచ్చారణల నడుమ శ్రీవారి ప్రతిరూపమైన కంకన బట్టచార్యుల వారు అమ్మవార్లకు మంగళదారణ గావించడంతో ఉత్సవం ముగుస్తుంది. సాధారణ వివాహాల మాదిరిగానే నరసింహుని కళ్యాణోత్సవంలో కూడా తలంబ్రాలు పోసుకోవడం, వేడుకకు హాజరైన వారు చదివింపులు సమర్పించడం, పూర్వం నుంచి వస్తోంది. శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల సమేత నరసింహుని కళ్యాణం తిలకించడానికి ముక్కోటి దేవతలు విచ్చేస్తారని భక్తుల నమ్మకం. బుధవారం సాయంత్రం నిర్వహించనున్న ఈ ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆలయ వర్గాలు తెలిపాయి. ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. మున్సిపాలిటీలోని అన్ని ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీపాలతో బ్రహ్మోత్సవాల స్వాగత ఆర్చ్‌లను ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు.

## శంభో శంకరా..!!

**మొదటిపేజి తరువాయి...** ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి, ఆదోని చౌకీ మఠం కళ్యాణస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ ఊరేగింపుగా తీసుకొచ్చి అత్యంత శోభాయమానంగా పూలు, బొమ్మలు, అరటి గెలలు, మామిడి తోరణాలతో అలంకరించిన బ్రహ్మరథంలో కొలువుదీర్చారు. అనంతరం బలిహరణ, ఇత్యాది సాంప్రదాయ పూజా కార్యక్రమాలు జరిపి బ్రహ్మ రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలు బాజా భజంత్రీల నడుమ బాణా సంచా పేల్చి గజలక్ష్మి ముందు నడుస్తుండగా 'హరహర మహాదేవ శంభో శంకర' అంటూ రథాన్ని 5.48 గంటల సమయంలో నేతలు, భక్తులు ముందుకు లాగారు. రథాన్ని ఎదరుబసవన్న గుడి వరకు లాగి అక్కడ బసవేశ్వరుడి ఆలయంలో పూజల అనంతరం తిరిగి 6.20 గంటలకు యధాస్థానానికి చేర్చారు. దారిపొడవునా రథంపై భక్తులు చీనీ, అరటి కాయలను విసిరి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. రథోత్సవ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు హాజరుకావడంతో మఠం ప్రాంగణం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఉపసర్పంచ్ జి.వన్నప్ప, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, వివిధగ్రామాల సర్పంచులు, వివిధఆలయాల కార్యనిర్వహణ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**శివయ్యకు గణపయ్య సాయం :** కాగా చంద్రమౌళీశ్వరస్వామి రథం ప్రారంభంలోనే మోరాయించగా మఠం ఏనుగు గజలక్ష్మి సాయం అందించింది. తొలుత రథాన్ని భక్తులు ముందుకు లాగగా కదలకపోగా ఏనుగు బలంగా తోసిన తరువాతే ముందుకు కదిలింది. రథం ఎదురుబసవన్న గుడి వరకు సాఫీగానే చేరుకొని అక్కడి నుండి తిరిగి వేగంగానే యధాస్థానానికి చేరుకొంది. గతంలో పోల్చితే రథోత్సవం ప్రారంభం మినహా తిరిగి యధాస్థానానికి చేరుకునే వరకు సాఫీగా సాగడం విశేషంగా చెప్పాలి.

**గ్రామ పంచాయితీ ద్వారా రధానికి పూల మాలల సమర్పణ :** ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయితీ ద్వారా సంప్రదాయం ప్రకారం చంద్రమౌళీశ్వరస్వామి వార్ల బ్రహ్మ రథానికి భారీ పూలమాలలను సమర్పించారు. స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయంనుండి కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్, ఉద్యోగులుసిబ్బంది భారీ పూలమాలలను, మిఠాయిలను మేళాతాలతో గజలక్ష్మి వెంట నడవగా గవిమఠానికి చేర్చి రధానికి అలంకరించారు. అనంతరం అధికారులు పీఠాధిపతి ఆశీర్వచనాలు తీసుకోగా భక్తులకు పంచాయితీ ద్వారా మిఠాయిలు పంచి పెట్టారు.



**పోలీసుల భారీ బందోబస్తు :** బ్రహ్మరథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉరవకొండయుపీఎస్, రూరల్ సీఐలు సురేష్‌బాబు, ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ రాఘవేంద్రప్ప నేతృత్వంలో ఉరవకొండ, గుంతకల్లు వివిధ సర్కిళ్లలోని వంద మందికిపైగా సివిల్, ప్రత్యేక పోలీసుబలగాలు ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టిబందోబస్తు నిర్వహించారు. కాగా రథోత్సవం కార్యక్రమం ఎలాంటి అవాంచిత ఘటనలకు తావులేకుండా సజావుగా కొనసాగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.







చంద్రమౌళీశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తెస్తున్న దృశ్యం, రథాన్ని తోస్తున్న మఠం ఏనుగు (గజలక్ష్మి), తెడ్లను తీసుకొస్తున్న వడ్డేర్లు

## కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



ఏర్పాట్లపై సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 19 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల దృష్ట్యా నగరంలోని జెఎన్‌టియులో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాల్లో త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికలు-2024 కోసం కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల విషయమై సంబంధిత రిటర్నింగ్ అధికారులతో జెసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లో పార్కింగ్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్‌హాల్స్ మ్యాప్స్ సిద్ధం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, ఆర్ఓలు జి.వెంకటేష్, వి.శ్రీనివాసులురెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కరుణకుమారి, వసంతబాబు, వెన్నెల శీను, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



కార్యవర్గం సమావేశానికి హాజరైన ఎమ్మార్పిఎస్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, మార్చి 19 ప్రభాతవార్త**

విజయవాడలో మాచినేని బసవపున్నయ్య విజా ఒన కేంద్రం హాల్‌లో మంగళవారం విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఏపి ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న కూడా హాజరై మాట్లాడుతూ.. ధరలకు అనుగుణంగా 3000 పెన్షన్ 6వేల రూపాయలకు పెంచాలని, ఒహెచ్ 56 రోస్టర్‌ను, బదిరిల 31 రోస్టర్‌ను 10లోపు మార్చాలని, దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి వికలాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని, భూమిలేని వికలాంగులకు భూమి ఇవ్వాలని, ఎటువంటి షరతులు లేకుండా మ్యారేజ్ ఇన్సిఇటివ్ ఇవ్వాలని, ఇల్లులేని వికాంగులకు స్థలం ఇచ ఇచ ఇల్లు నిర్మించాలని, వికలాంగుల చట్టం 2016ను పకడ్బందీగా అమలు చేయాలని, పంచాయితీలో మున్సిపాలిటీ లలో, నగరపాలక బస్టాండ్‌లో వికలాంగులకు షాపులు కేటాయించాలని, వికలాంగులకు బస్సు ట్రైన్‌లలో ఉచిత ప్రయాణం కల్పించాలని, తదతర డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉద్యోగాలకు 6 మంది ఎంపిక

**అనంతపురం న్యూటౌన్, మార్చి 19 ప్రభాతవార్త**



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు చెందిన 6 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి తెలిపారు. వీరు ప్రముఖ ఐటి కంపెనీ ఆల్ సెక్ టెక్నాలజీకు ఎంపికయ్యారు. ఈ ఇంటర్వ్యూలను బెంగుళూర్‌కు చెందిన ఐటి కంపెనీ సవ్యసాయ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించింది. ఈ సందర్భంగా కంపెనీ అధినేత కె.జగదీష్‌కు ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఎంపికైన విద్యార్థులకు మంగళవారం అభినందనలు తెలిపారు.

## ఎన్నికల దృశ్యా కేంద్ర పోలీసు దళాలు



కవాతు చేస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

**శింగనమల, మార్చి 19 ప్రభాతవార్త**

ప్రశాంత ఎన్నికల లక్ష్యంగా ప్రజల్లో ధైర్యం నింపేందుకు మంగళవారం శింగనమల మండలంలో జిల్లా పోలీసులతోపాటు కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓ టు హక్కును వినియోగించుకునేందుకు ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి అనంతపురం జిల్లా ఎస్పీ కెకెఎస్ అన్బురాజన్ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన కేంద్రాలలో కేంద్ర పోలీసు దళాలు, సివిల్ పోలీసులు కవాతు కార్యక్రమం నిర్వహిస్తున్న శింగనమల సిఐ శ్రీధర్, ఎఎస్ఐ చితంబరప్పలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు బిఎస్ఎఫ్ సెంట్రల్ పోలీస్‌ఫోర్స్ భద్రత భరోసా ఉంటుందని తెలియజేసేందుకు ఈ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించాల్సి న బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేశారు. నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల పోలీసు సిబ్బందిపాల్గొన్నారు.

## రెండో రోజు పదో తరగతి పరీక్షలు ప్రశాంతం

**అనంతపురం న్యూటౌన్, మార్చి 19 ప్రభాతవార్త**

పదో తరగతి రెగ్యులర్ పరీక్షల్లో భాగంగా మంగళవారం రెండో రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9:30 గంటల నుంచి 12:45 గంటల వరకు జరిగిన పరీక్షలకు 32301 మందికి గాను 30398 మంది హాజరైయ్యారని, మిగిలిన 1903 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డిఇఓ బి.వరలక్ష్మి, ఏసి గోవిందనాయక్ తెలిపారు.

పరీక్ష కేంద్రాలను ఆర్జెడి వై.రాఘవరెడ్డి, డీఈఓ, 7 ఫ్లయింగ్‌స్క్వాడ్స్ బృందాలు తనిఖీ చేయడం జరిగింది. అదే విధంగా మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5:30 గంటల వరకు 17 సెంటర్లలో జరిగిన ఓపెన్ స్కూల్‌పరీక్షలకు 1343 మందికి గాను 1222 మంది హాజరయ్యారని, మిగిలిన 121 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డీఈఓ, ఏసి తెలిపారు. పదో తరగతి రెగ్యులర్ పరీక్షలు, ఓపెన్ స్కూల్ పరీక్షల్లో ఎలాంటి చిన్న ఘటన జరగకుండా ప్రశాంతంగా జరిగాయి.

## వైఎస్సార్సీపీతోనే పేదలందరికి లబ్ది

- ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు



కాలనివాసులతో వైసీపీ నాయకులు

**బుక్కరాయసముద్రం మార్చి 19 ప్రభాతవార్త**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్సీపీని గెలిపించుకుంటేనే ప్రతి పేదవాడికి మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. మంగళవారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని రామిరెడ్డి కాలని, గాయిత్రికాలని, హమాలికాలనిలో వైకాపా నాయకులతో కలసి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వీరాంజనేయులు మాట్లడుతూ జగనన్న ప్రభుత్వం అవినీతికి తావులేకుండా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అందించడంద్వార ప్రజలకు ఆర్థిక భరోసా ఏర్పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్నను గెలిపించుకోవాలని కోరారు. అమలు కాని వాగ్దానాలతో ఉమ్మడి పొత్తులతో టిడిపి ప్రజల్లోకి వస్తుందని వారిని నమ్మవద్దన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధితో ప్రజలు సంతోషంగా ఉన్నారు. చంద్రబాబునాయుడు తప్పుడు వాగ్దానాలతో అద్దుకోవడానికి వస్తున్నారిని ప్రజలు నమ్మేపరిస్థితుల్లో లేరని అలాంటి పార్టీకి ఓటు వేయద్దని ప్రజలకు తెలిపారు.

హమాలికాలనిలోని పెద్దమ్మగుడి గోడ నిర్మాణానికి రూ,2 లక్షలు విరాళం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి సహకారంతో వైఎస్సార్సీపీ మండల నాయకులు ఆలూరు రమణరెడ్డి కాలనివాసులకు అంద జేశారు. అడిగిన వెంటనే గుడి గోడ నిర్మాణానికి విరాళం అందించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఇన్‌చార్జి ఆలూరు రమణరెడ్డి, సర్పంచు పార్వతి, జెసీఎస్ మండల కన్వీనరు పసులూరు బయపరెడ్డి, వైస్‌ఎంపీపీ రాంగోపాల్, ఎంపీటీసీ బుల్లే సుజాత, బుల్లే రాజ, లక్ష్మినారాయణ, రంగా, జంతులూరు రామ్మెహన్‌రెడ్డి మండల కన్వీనరు నరేష్, దయ్యాలకుంటపల్లి ఎంపీటీసీ శివారెడ్డి, కాలవ నారాయణస్వామి, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి, సుధాకరురెడ్డి, కొర్రపాడు ఉప సర్పంచు శ్రీనివాసురెడ్డి, సాయి, శేషానందరెడ్డి, రాజారెడ్డి, లచ్చి, తోపాటు పలువురు కాలనివాసులు తదితిరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన కేసులో ముద్దాయిలు అరెస్ట్

**నార్పల రూరల్, మార్చి 19 ప్రభాతవార్త**



అరెస్ట్ చేసిన వారిని చూపుతున్న సిఐ, ఎస్ఐలు

మండలంలోని గూగూడు గ్రామంలో దళితులపై దాడి చేసిన కేసుకు సంబంధించి ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటశివారెడ్డి తెలిపారు. జిల్లా ఎస్‌పి అన్బురాజన్ ఆదే శాల మేరకు స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివ రాలు వెల్లడించారు. ఈ నెల 16వతేదీన గూగూడు గ్రామంలో బోయ కులస్తులు, ఎస్‌సి కులస్తుల మధ్య పొలంలో విద్యుత్ స్తంభం విషయంలో వివాదం తలెత్తగా బోయ కులస్తులు రాజన్న, నరసింహులు ఇరువురు కలిసి ఎస్‌సిలు అయిన నల్లప్ప, రామాంజినేయులును చంపాలనే ఉద్దేశ్యంతో రాడ్‌తో కొట్టి వారిని గాయ పరిచి వారికి సంబంధించిన మోటర్‌సైకిల్‌ను తగలబెట్టడం జరిగిందన్నారు. దళితులపై దాడి చేసి గాయపరిచిన సంఘటనను తీవ్రంగా పరిగణించి హత్యా యత్నం, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి 48 గంటల్లోనే ముద్దాయిలను మడుగుపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక ఐరర్ రాడ్డును స్వాధీనం చేసుకుని ముద్దాయిలను రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. దళితులపై దాడి చేస్తే సహించబోమని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నార్పల ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆడియో విడుదల

- నాగబాబు చేతుల మీదుగా ఆడియో సిడి రిలీజ్



ఆడియో సిడిని విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం ఓల్డ్‌టౌన్, మార్చి 19 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల సంగ్రామంలో జనసేనకు కొత్త ఊపు ఇచ్చేలా జనసేన నాయకుడు, సినీ నిర్మాత కాయగూరల లక్ష్మీపతి ఆడియోను రూపొం దించారు. ఈ ఆడియో సిడిని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నాగబాబు చేతుల మీదుగా మంగళవారం మంగళగిరిలో జనసేన కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరిం చారు. అనంతరం నాగబాబు మాట్లాడుతూ ఆడియో చాలా బాగుందని ఎన్నికల కోసం వాడుకుందామని లక్ష్మీపతికి తెలిపారు. ప్రత్యర్థులు గుండెల్లో బుగులు పుట్టించేలా అవినీతిపరుల ఆటకట్టించేలా కార్యకర్తలకు నూతన ఉత్సాహాన్ని నింపుతూ నాయకులు వారి బాధ్యతను గుర్తెరిగేలా ప్రహసనంలా ఈ పాట సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అర్బన్ ఇన్‌చార్జ్ టిసి వరుణ్, కాయగూరల లక్ష్మీపతి, చైతన్య కృష్ణ పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు



ఆర్థిక సాయం అందిస్తున్న దండు

**శింగనమల, మార్చి 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తరిమెలగ్రామంలోనివాసం ఉంటున్న ఎం.శీల, నాగప్పల కుమారుడు నాగరాజు వివాహానికి మంగళవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషకరమని వారి వైవాహిక జీవితం ఆనందంగా, సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బెస్త నారాయణస్వామి, ప్రసాద్‌నాయక్, దండు ప్రకాష్, పుల్లయ్య, రామదాసు, ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ సవేరాలో అరుదైన శస్త్ర చికిత్స

- ఐదేళ్ల బాలుడికి బెలున్ యాంజియో ప్లాస్టీ సర్జరీ



ఆపరేషన్ పొందిన చిన్నారితో సవేరా వైద్య సిబ్బంది

**అనంతపురం సిటీ, మార్చి 19 ప్రభాతవార్త**

నగరంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రిలో ఐదేళ్ల బాలుడికి బెలున్ యాంజియో ప్లాస్టీ సర్జరీని నిర్వహించి అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. కిమ్స్ సవేరా వైద్యులు మూడే సందీప్ తెలిపిన వివరాల మేరకు జీవన్ అనే చిన్నారి ఆడుకునే సమయంలో త్వరగా అలసిపోవడం, వయస్సుకు తగ్గ బరువు లేకపోవడంతో వారి తల్లిదండ్రులు ఆర్డిటి ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించారన్నారు. అక్కడ పరిక్షలు నిర్వహించిన వైద్యులు అత్యంత అరుదుగా వచ్చే సమస్యగా గుర్తించి కిమ్స్ సవేరాకు పంపించారన్నారు. ఇక్కడ పరీక్షించిన వైద్యులు చిన్నారికి బెలూన్ యాంజియో ప్లాస్టీ సర్జరీ ద్వారా ఎండో వాస్కులర్ రిపేరీ చేయడంతోపాటు యాంజియో ప్లాస్టీ చేసి మడతపడిన బృహద్ధమనిని సరి చేయడం జరిగిందన్నారు. తమ కుమారుడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కిమ్స్ సవేరా వైద్యులకు ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. మహానగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే ఇలాంటి వైద్య సేవలు కిమ్స్ సవేరాలో సైతం అందుబాటులో ఆరోగ్యశ్రీ ద్వారా అందించడంజరుగుతోందని, జిల్లాప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## వేలకుటుంబాలను బ్రతికించడానికి సీఎం జగన్, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రావాలి



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైకాపా మండల నాయకులు

**రాప్తాడు, మార్చి 19 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో జరిగిన అభివృద్ధి, ప్రతి ఇంటికి అందించిన సంక్షేమ పథకాలు, కార్యకర్తల త్యాగాలకు మళ్లీ ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గెలిపించాలని, అదే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైకాపా మండల నాయకులు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, జడ్పిటిసి పసుపుల హేమావతి ఆది, మండల కన్వీనర్ జూటూరు శేఖర్‌లు పేర్కొన్నారు. మంగళవారం వారు ఇంటింటికీ వైఎస్ఆర్‌సిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆశీస్సులతో జరిగిన అభివృద్ధి, ప్రతి ఇంటికి అందించినసంక్షేమపథకాలు, కార్యకర్తల త్యాగాలు మళ్లీ ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని గెలిపిస్తాయన్నారు. వేలకుటుంబాలను బతికించడానికి మళ్లీ జగనన్న రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మన్నల వరలక్ష్మి రవి, యూత్ కన్వీనర్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచు హనుమంతరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైఎస్ఆర్‌సిపి ముఖ్య నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్లు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన బత్తల హరిప్రసాద్

**కదిరి, మార్చి 19 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కదిరికి చెందిన వైసీపీ బిసి విభాగం రాష్ట్ర నాయకులు బత్తల హరి ప్రసాద్, ఉపాధ్యక్షులు బత్తల వెంకటరమణ విజయవాడలోని తాడేపల్లి సీఎం క్యాంపు ఆఫీస్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ముఖ్యమంత్రికి పూల బొకేను అందించి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం కదిరి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై డాక్టర్ బత్తల హరి ప్రసాద్, బత్తల వెంకటరమణలతో అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో హిందూపురం పార్లమెంట్‌లోని 7 నియోజకవర్గాల్లో పార్లమెంట్ అభ్యర్థి గెలుపునకు కృషజ చేయాలన్నారు. కదిరి నియోజకవర్గంలో మైనార్టీ నాయకులు మగ్బుల్ అహ్మద్‌కు అన్ని విధాలా అండగాఉండి మూడోసారి ముచ్చటగా వైసీపీ జెండా ఎగురవేసేందుకు కృషిచేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు.

ఎన్నికల వేళ.. అన్ని విభాగాలు సమన్వయంతో

## సమర్ధవంతంగా పని చేయాలి

- ఎలక్షన్ వింగ్స్‌తో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

**అనంతపురం, మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి**

త్వరలో జరగనున్న ఎన్నికల వేళ..జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని ఎలక్షన్ వింగ్స్ సమన్వయంతో సమర్ధవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ కెకెఎస్ అన్బురాజన్ ఆదేశించారు. ఎన్నికల కోసం ప్రత్యేకించి ఏర్పాటు చేసిన ఎలక్షన్ వింగ్స్‌తో ఆయన మంగళవారం తన ఛ్యాంబర్‌లో సమావేశమయ్యారు. జిల్లా స్పెషల్ బ్రాంచి, లా అండ్ ఆర్డర్, సెబ్, ఏఆర్, సైబర్, ఐటికోర్, తదితర విభాగాల అధికారులతో సమావేశమై ఆయా విభాగాలకు కేటాయించిన విధులను పక్కాగా నిర్వహించాలన్నారు. ఎ న్నికల ప్రక్రియ ముగిసే వరకు అన్ని విభాగాలు ఏమి చేయాలో దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్.లక్ష్మినారాయణరెడ్డి, డిఎస్పీ ఎం.ఆంథోనప్ప, సిఐలు జాకీర్ హుస్సేన్, ఇందిర, షేక్ జాకీర్, విశ్వనాథచౌదరి, సంజీవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పురం ఎంపీ టికెట్ వడ్డెర్లకు దక్కేనా ?

- ఊహాల పల్లకిలో వడ్డెర్లు

**ఓబుళదేవరచెరువు, మార్చి 19, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ తరుపున హిందూపురం పార్లమెంట్ టికెట్ వడ్డెర్లకు దక్కుతుందా లేక వారిని బుజ్జగించేందుకు అధిష్ఠానం ఎత్తుగడలో భాగమా అన్న సందేశం వడ్డెర్లలో వ్యక్తం అవుతోంది. పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు వడ్డెర నాయకులు విశ్వప్రయత్నం చేశారు. అందరూ ఊహించినట్లుగా పల్లె కుటుంబానికి పుట్టపర్తి టిడిపి టికెట్ దక్కడంతో ఆగ్రహం చెందిన వడ్డెర నాయకులు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద తమ నిరసనలు తెలియచేశారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు వడ్డెర సంఘం నాయకులు మల్లెల జయరాం, వడ్డె వెంకట్, సిమెంట్ పోలన్న, దళవాయి వెంకటనారాయణ, జెరిపిటి క్రిష్ణమూర్తి, పల్లపు జయచంద్రమోహన్ తదితరులను టిడిపి కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం అందరూ కష్టపడి పని చేశామన్నారు. మెజార్టీ ఓటు బ్యాంకు కలిగి ఉన్నప్పటికి తమకు ఎక్కడ కూడా పోటీ చేసే అవకాశం కల్పించలేదని తెలిపామన్నారు. అయితే పురం పార్లమెంట్ స్థానాన్ని వడ్డెర్లకు అవకాశమిస్తే అందరూ కలసికట్టుగా దళవాయిని గెలిపించుకుంటామని చంద్రబాబుకు విన్నవించామన్నారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా బిసి ఓటు బ్యాంకు ఉడడంతో విజయం సాధించగలమని తమ అభి ప్రాయాలను వ్యక్తం చేశామన్నారు. ఈ క్రమంలో దళవాయి వెంకనారాయణ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా రేసులో ఉన్నట్లు మంగళవారం పార్లమెంట్ వ్యాప్తంగా ఐవిఆర్ఎస్ కాల్స్ రావడంతో వడ్డెర్లు ఉత్సాహంతో ఉన్నట్లు తెలుస్తోంది. అధిష్ఠానం ఐవిఆర్ఎస్ కాల్స్‌తో సరిపెడుతుందా లేక పురం పార్లమెంట్ స్థానాన్ని వడ్డెర్లకు కేటాయించి వడ్డెర్లను సముచిత స్థానం కల్పిస్తుందా అన్న ఉత్కంఠకు టిడిపి ప్రకటించబోయే పార్లమెంట్ అభ్యర్థుల జాబితాతో తెరపడనున్నట్లు సర్వత్రా చర్చ సాగుతోంది.

## శ్రీచౌడమ్మతల్లి విగ్రహం ఊరేగింపు

**యల్లనూరు, మార్చి 19 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో శ్రీచౌడమ్మతల్లి విగ్రహాన్ని మంగళవారం ఘనంగా ఊరేగించారు. పాతపేటలో నూతనంగా శ్రీచౌడమ్మతల్లి ఆలయాన్ని పునర్‌నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయంలో కొత్త విగ్రహాన్నినప్రతిష్ఠించనున్నారు. గతంలో ఆలయంలో వున్న విగ్రహం విరిగిపోవడంతో ఆ స్థానంలో కొత్త విగ్రహాన్ని ప్రతిష్ఠ చేయన్నారు. నూతన విగ్రహాన్ని ఆళ్లగడ్డ నుండి తెప్పించారు. ఈ విగ్రహానికి పూజలు నిర్వహించి



వాహనంలో వుంచి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం నిర్మిస్తున్న ఆలయం వద్ద వుంచి పూజలు నిర్వహించారు. ఆలయం పూర్తికాగానే విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు.

**CHANGE OF NAME**

I, GUDIBANDA MAHAMMED ZAIDULLA KHAN (Old Name) S/o. Gudibanda Munaf Azmathulla Khan, H. No. 24-3-85/2, Parigi Road, Hindupur, Sri Sathya Sai Dist., A.P. changing my name from GUDIBANDA MAHAMMED ZAIDULLA KHAN (Old Name) to **GUDIBANDA AZMATHULLA MOHAMMED ZAIDULLA KHAN** (New Name) Henceforth I am being called as **GUDIBANDA AZMATHULLA MOHAMMED ZAIDULLA KHAN** for all Purposes.

# మాటిస్తే మడమ తిప్పని కుటుంబమే ఎల్లారెడ్డిగారి కుటుంబం

- అభివృద్ధిని చూసి మరోసారి వైసీపీని ఆదరిస్తూ నన్ను భారీ మెజార్టీతో గెలిపించండి
- భావసార క్షత్రియుల ఆత్మీయ సభలో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



భావసార క్షత్రియుల ఆత్మీయ సభలో మాట్లాడుతున్న వై.వెంకట్రామిరెడ్డి

**పామిడి, మార్చి 19 ప్రభాతవార్త**

మాట ఇస్తే మడమ తిప్పని కుటుంబమే ఎల్లారెడ్డి గారి కుటుంబం అని గుంతకల్లు ఎమ్మెల్యేగా ఐదేళ్ళలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి రాబోవు ఎన్నికల్లో మరోసారి వైసీపీని ఆశీర్వదించి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ గుంతకల్లు అభ్యర్థి వై.వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. గుంతకల్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ ప్రత్యేకించి పామిడి అభ్యున్నతికి పాటుపడ్డ వై.వెంకట్రామిరెడ్డిని మంగళవారం సాయంత్రం స్థానిక మంజూరు థియేటర్‌లో జరిగిన భావసార క్షత్రీయుల ఆత్మీయ సభలో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చించి పామిడి నగరపంచాయతీని గ్రామపంచాయతీగా మార్పు చేయించి ప్రజలకు పన్నుల భారాన్ని తగ్గించిన ఘనత వై.వెంకట్రామిరెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం నుండి రూ.కోట్ల నిధులను మంజూరు చేయించి వరద కారణంగా ద్వంసమైన పామిడి-కల్లూరు మధ్యన్ను పెన్నానది కాజ్‌వే నిర్మాణం, రోగులకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వాసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని ప్రస్తుత తరుణంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల నిరా ్మణాలు జరుగుతున్నాయని, ఇదేక్రమంలో శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయ గోపురం నిర్మాణానికి ఎండోమెంట్ ద్వార రూ.1.50 మంజూరు చేయించారని ఎక్కడచూసినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అందువల్ల వై.వెంకట్రామిరెడ్డిని మరోసారి గెలిపించటం ద్వార పట్టణ రూపురేఖలను మారుస్తారని తెలియజేశారు. పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, బిసి కార్పొరేషన్ డైరెక్టర అడ్వకేట్ దత్తు, భావసార క్షత్రీయ కులస్తులు శ్రీనివాసరావు, రఘువీర్‌రావు, ముకుందరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి అటు ప్రభుత్వ కార్పొరేషన్ ఇటు పార్టీ పదవుల్లో మాకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాబోవు ఎన్నికల్లో భావసార క్షత్రీయ సమాజం మీకు అండగా ఉంటూ గెలిపిస్తామని తద్వార ఏర్పడబోయే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మీరు మంత్రిగా బాద్యతలు చేపట్టి పామిడిని మరింత అభివృద్ధి చేస్తూనే భావసార క్ష త్రీయ శ్రీ పాండురంగస్వామి దేవాలయ నిర్మాణానికి టిడిపి, ఎండోమెంట్ ద్వార నిధులను కేటాయించి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసమే వైసీపీ ఆవిర్భావం జరిగిందని ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా



ఆత్మీయ సభలో భావసార క్షత్రీయ కులస్థులు

తీర్చిదిద్దుతూ ప్రజాభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అన్నివర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు తోడ్పాటును అందించారని తద్వార వారంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతి వైసీపీపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తెలిపారు. కుటిల రాజకీయాలతో ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ వైసీపీ విజయం తధ్యం అని జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చామని గుంతకల్లు నియోజవర్గం ప్రత్యేకించి పామిడి పట్టణం ఎన్నడూలేని విధంగా అభివృద్ధి సాధించిందని తెలియజేస్తూ మరోసారి వైసీపీని ఆదరించి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా నన్ను (వై.వెంకట్రామిరెడ్డి) గుంతకల్లు ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో వైసీపీ గుంతకల్లు ఎన్నికల పరిశీలకులు వై.భీంరెడ్డి, సీనియర్ నాయకులు జానకిరామిరెడ్డి, సునీల్‌రెడ్డి, బెల్లాల రమణారెడ్డి, వెంకోబరావు, మంజూ థియేటర్ నిర్వాహకులు జయరాం, వందలాది మంది భావసార క్షత్రీయ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఖాయం మెజార్టీనే ముఖ్యం

**- పల్లె సింధూరరెడ్డి గెలుపును బాబుకు గిఫ్ట్‌గా ఇస్తాం - అమడగూరు ప్రచారంలో మాజీ మంత్రి పల్లె**



ర్యాలీలో పాల్గొన్న పల్లె రఘునాథరెడ్డి

**అమడగూరు, మార్చి 19 ప్రభాతవార్త**

అమడగూరులో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ తన కోడలు పల్లె సింధూరరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పుట్టపర్తిని గిఫ్ట్‌గా ఇవ్వాలని నాయకులు, కార్యకర్తలు, ఓటర్లను కోరారు. ఇందులో భాగంగా ఆయన చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న దోపిడీలు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల గురించి ప్రజలకు తెలియచేయాలని బూత్ క్లస్టర్లు చాలా జాగ్రత్తగా వుండాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ గెలుపుకు పాటుపడాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు, ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహాశక్తి పథకం కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క మహిళకు 1500 రూపాయలు, రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు, 50 సంవత్సరాలు దాటిని బిసిలకు 4 వేల పెన్షన్ అందచేయడం జరుగుతుందన్నారు. కానున్న వచ్చే ఎన్నికల్లో తేదేపాను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఎస్‌టి సెల్ అధికారప్రతినిధి కాలేనాయక్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, పుట్టపర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కె.మంజునాథ, మండల మహిళా అధ్యక్షురాలు గాయత్రి, మహిళా ఉపాధ్యక్షురాలు గీతాంజలి, నియోజకవర్గం కార్యదర్శి రామాంజులు, టిఎన్‌టియుసి కార్యదర్శి స్టూడియో మూర్తి, రైతు సంఘం అధ్యక్షులు ఒంటూరు ఆదినారాయణరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు రహమతుల్లా, చాంద్‌బాష, తెలుగుయువత కృష్ణారెడ్డి, రాజు, భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రామచంద్ర, మాజీ సర్పంచు గంగులప్పనాయుడు, దండగల వెంకటరమణ, సీనియర్ నాయకులు రాజారెడ్డి, నంజిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వి.రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, కుమ్మర రెడ్డప్ప, చలమయ్య, దొడ్డం మూర్తి, సుధాకర్‌రెడ్డి, నారాయణస్వామి, బోడెప్ప అలియాస్ వెంకటరమణ, ప్రసాద్, రెడ్డప్ప, శీన, డాక్టర్ రవి, తుమ్మెలరెడ్డి, నంజప్ప, భజంత్రి మూర్తి, మారుతి, ఆనంద్, డైమండ్ అంజి, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఓటు అడుగుతున్న పల్లె

# రథోత్సవంలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ శ్రేణుల కవ్వింపు చర్యలు..!

**- ఫ్యాన్, విక్టరీ గుర్తులను వేళ్లతో ప్రదర్శించి కేకలు వేయడంతో ఉద్రిక్తత**

**- తమ నాయకుల నాయకత్వాలు వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు**



రథోత్సవంలో ఫ్యాన్, విక్టరీ గుర్తులు వేళ్లతో చూపిస్తూ కేకలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ, టీడీపీ శ్రేణుల దృశ్యం

**ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త**

పట్టణంలో మంగళవారం సాయంత్రం జరిగిన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మరథోత్సవంలో అధికార వైఎస్సార్‌సీపీ, ప్రతిపక్ష టీడీపీ శ్రేణులు కవ్వింపు చర్యలకు దిగారు. రథాన్ని లాగేందుకుగాను వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ రథం వద్దకు చేరుకొని ఇరువులు నేతలు రథం తాళ్ళు పట్టుకొని చెరోవైపు నిలబడిన క్రమంలో ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు విశ్వన్న నాయకత్వం వర్ధిల్లాలి, కేశవన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పోటాపోటీగా నినాదాలు చేస్తూ ఫ్యాన్, విక్టరీ గుర్తులను వేళ్ళతో చూపించుకోవడంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నారు. దాదాపు 15 నిమిషాలపాటు ఆపకుండా ఇరుపార్టీల కార్యకర్తలు ఈలలు, కేకలు వేసుకోవడం గుర్తులను ప్రదర్శించుకోవడంతో వారు ఎక్కడ గొడవలకు దిగుతారోనని పోలీసులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి, పయ్యావుల కేశవ్ రథాన్ని కొంత దూరం లాగి అక్కడి నుండి వెళ్లిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా వైఎస్సార్‌సీపీ, టీడీపీ కార్యకర్తలు కవ్వింపు చర్యలకు దిగిన క్రమంలో అక్కడేవున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ నేత వై.మధుసూదన్‌రెడ్డి, యువ నాయకుడు వై.అవినాష్‌రెడ్డిలను తమ భుజాలపైకి ఎత్తి మధు అన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదించడం కనిపించింది.

# అభివృద్ధి అంటే నాయకులు అభివృద్ధి చెందటం కాదు.. ప్రజలు అభివృద్ధి చెందటం

**- మండల వైకాపా నాయకులు**





విలేకర్లతో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు

**బెలుగుప్ప, మార్చి 19 ప్రభాతవార్త**

స్థానిక వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో మంగళవారం మండల వైకాపానాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశ్యారు. ఈసందర్భంగా వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు మాట్లాడుతూ.. సోమవారం జరిగిన టిడిపి నాయకులు విలేకర్ల సమావేశంలో దుద్దేకుంట గ్రామంలో ఎస్సీలకు తప్పుడు పట్టాలు ఇచ్చారని ఇండ్ల పట్టాలు చెక్‌బందు హద్దులు లేవని వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని, ఉరవకొండ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డిని ప్రజలు చీదరించుకుంటున్నారని అనడం సిగ్గుచేటన్నారు. దుద్దేకుంటగ్రామంలో అడిగిన ప్రతి ఎస్సీ కాలనీ ప్రజలకు అర్హత ఉన్న ప్రజలకు పట్టాలు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో డిసెంబర్ నెలలో ప్రతిపాదనలు చేపడితే మార్చిలో పట్టాలు మంజూరుచేశారు. పట్టాలుఅన్ని పార్టీలకు అతీతంగా లాటరీపద్దతితో ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో పట్టాలలో చెక్‌బంద్ హద్దులు కాలంలో ఖాళీ పెట్టడం జరిగిందని, లాటరీవేసిన ఎవరికీ స్థలంవారికే కేటాయిస్తామని, దాని ప్రకారమే ఇంటి హద్దులు రాసుకోవాలనే ఉద్దేశ్యంతో అలాపెట్టడం జరిగింది. సర్వే నెంబర్ 201-1బిలో 150 మంది ఎస్సీ కాలనీ వాసులకు ఇండ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. తప్పుడు పట్టాలు ఇచ్చారని చెప్పడం సమంజసం కాదన్నారు. మా ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించి అందులో భాగంగా 2019 సంవత్సరంలో బెలుగుప్ప గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులకు ఇచ్చిన ఇండ్లపట్టాల్లో హద్దులు లేదు, సర్వే నెంబర్ లేదు, చెక్ బంది హద్దులు లేవు, పట్టాలు నెంబరు కూడా లేదు. ఇలాంటివి ఇవ్వడం తగునా, స్థలాలు సైతం చూపలేదన్నారు. కనీసం ఇండ్లు నిర్మించుకోవడానికి కూడా పనికిరాని స్థలాలను ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజలను ఓట్లు అడగడానికి విశ్వేశ్వర్‌రెడ్డి ప్రజలు చీదరించుకుంటున్నారని హాస్యాస్పదంగాఉందని ప్రతి ఇంటికి పోతుంటే ప్రజలు హారతులతో స్వాగతంపలుకుతున్నారని, కానీ మీ నాయకులు కేశవ్ మాదిరిగా నాలుగు సంవత్సరాల కాలంలో కరోనాకాలంలో సమయంలో లేకుండాపోయి, ఎన్నికల సమయంలో అవి చేస్తాము, ఇవి చేస్తామని ప్రజలను మభ్య పెడుతున్నారు. ఓట్లువేయించుకోవాలని చూస్తున్నారన్నారు. ఎవరి వల్ల మంచి జరిగిందో ప్రజలకు తెలుసునని, ప్రజలు మంచి నాయకులకు ఓట్లు వేసి గెలిపిస్తారని అన్నారు. అభివృద్ధి అంటే నాయకులు అభివృద్ధిచెందడం కాదని, ప్రజలు అభివృద్ధిచెందడం అన్నారు. బెలుగుప్ప మండలంలో సంక్షేమ పథకాల కింద మండల వ్యాప్తంగా 400 కోట్లు ప్రజలకు నేరుగా జమా చేయడంజరిగిందన్నారు. నాడునేడు కింద 22 కోట్లు ఖర్చు పెట్టి, పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. 14 కోట్లతో ఏడు గ్రామాలకు తారు రోడ్డు వేశారన్నారు. బెలుగుప్ప ప్రాథమి కేఆరోగ్య కేంద్రానికి 2కోట్లతో కొత్త భవనాన్ని నిర్మించారు. 30 లక్షలతో పశుఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జగనన్న ప్రభుత్వంలో మండలంలో 1700 ఇండ్లునిర్మించామన్నారు. ప్రతి ఒక్కరికీ ఇంటిపట్టా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి అందజేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో ఎన్నోసంక్షేమ పథకాలకు ఎంత నగదు ఇచ్చారు. అభివృద్ధి పథకాలకు ఎంత ఖర్చు పెట్టారు. ప్రతి గ్రామ సచివాలయంలో వైఎస్ఆర్‌సిపి జరిగిన అభివృద్ధి పనులు, నవరత్న పథకాలకు ఎంత నగదు ప్రజలకు వారి ఖాతాల్లో పడ్డాయో చూసుకోవాలని, మీ ప్రభుత్వంలో కంటే మా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలలో లబ్దిదారులకు ఎంత నగదు బదిలీ అయిందో మీరే చూసుకోవాలన్నారు. ఇంకొక్కసారి తెలుగుదేశం వారు పెట్టే ప్రెస్ మీట్‌లకు స్పందించమన్నారు. ప్రజాక్షేత్రంలోనే ప్రజలతోనే తేల్చుకుంటామన్నారు. 2024లో ఎమ్మెల్యేగా విశ్వేశ్వర్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్‌ను చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న మండల అధ్యక్షులు మచ్చన్న, వాల్మీకి కార్పోరేషన్‌డైరెక్టర్ రామాంజినేయులు, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప, సర్పంచు రామిరెడ్డి, పురుషోత్తం రాజు, పాతన్న, రాజగోపాల్, తిమ్మారెడ్డి, కరుణాకర్, గురుమూర్తి, చెక్కె తిప్పేస్వామి, నరగన్న, శ్రీనివాసులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా హయాంలో మైనార్టీలకు పెద్దపీట

**- ఎమ్మెల్యే వైవిఆర్**



ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, మార్చి 19 ప్రభాతవార్త**

రాష్ట్రంలో జగన్ నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చి వారి అభివృద్ధికి పెద్దపేట వేశారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వసుధ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ షాధీఖానాలు, ఉర్దూ కళాశాల, ఖబరస్థాన్ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వైకాపా 7 మంది మైనార్టీలకు సీట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో వైకాపాను ఆదరించి మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. అనంతరం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఊబిచెర్లలో మృతి చెందిన మాజీ సర్పంచు లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించి పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. వన్నెదొడ్డి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటేశ్వర్‌రెడ్డిని పరామర్శించి తాము అండగా వుంటామన్నారు. ఆయా కార్యక్రమాల్లో వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ పట్టణ ఖ్వాజీ అబ్దుల్‌హై, ముతవల్లి రషీద్, మహబూబ్‌బాష, మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, సికిందర్‌బాష, దస్తగిరి, జిఎం బాష, కౌన్సిలర్లు నజీర్, ఫారుక్, ఖాజాఖాన్, నాయకులు షఫి, నూర్‌నాయక్, హుసేన్‌బాష, దాదా, ఇబ్రహీం, అబ్దుల్, మహమ్మద్, మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సివి రంగారెడ్డి, సుభాష్‌రెడ్డి, రంగస్వామి, మల్లయ్యయాదవ్, సుంకం రఫి, కటిక అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**- కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**హిందూపురం టౌన్, మార్చి 19 ప్రభాతవార్త**

హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ మంగళవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరు, కొల్లకుంటతో పాటు పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు, మరమ్మతుల పనులను పరిశీలించారు. అదే విధంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హిందూపురం నియోజకవర్గం హిందూపురం తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గం ప్రజలకు ఏవైనా ఫిర్యాదులు, అభ్యర్థనలు వుంటే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌కు తెలిపేందుకు 8125043157 కమాండ్ కంట్రోల్ నెంబర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, తహశీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎంపిడిఒ వెంకటేశ్వర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాగళంసభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలి

**- శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బి.కె.పార్థసారధి**



శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బి.కె.పార్థసారధి

**అనంతపురం, మార్చి 18 ప్రభాతవార్త బ్యూరో**

దేశ ప్రధాని నరేంద్రమోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పాడి ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బి.కె.పార్థసారధి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ.. లక్షల మంది జనం తోసుకొస్తుటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతమతం..? బిజెపి, టిడిపి, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవంతమైంది. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్న సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాది మంది సభకు రాలేకపోయారు. ప్రధానమంత్రి ఈ సభ ద్వారా ఒకటి స్పష్టం చేశారు. ఏపి ప్రజల కష్టాలు తనకు తెలుసని, వచ్చే ఐదేళ్ల ఎంతో కీలకమైనవని ఆయన చెప్పారు. ఏపి ప్రజలకు అండగా ఉంటాయన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడిలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారు. ఏపి ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందని, ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారు. ఆరోగ్యశ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపి ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజం అన్నారు. లక్షలాది మంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా..? కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తు ంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా..? పోల్స్ ఎక్కినవారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధానే చెప్పారంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్ మెంట్ బాధ్యత ఎవరిది..? అధికారులను ఏర్పాటు చేసి, జనాన్ని నియంత్రించాల్సిన బాధ్యత సీనియర్ పోలీసు అధికారులకు లేదా..? మరి ఎందరు నిర్లక్ష్యం వహించారో తేలాలి.ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ, వంటి అంశాలను పో లీస్ బాస్‌లు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ క మిషన్ సమగ్ర విచారణ చేయాలి.

జగన్‌రెడ్డి ప్రభుత్వంతోపాటు అందులో పని చేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశ పూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారని తెలిపారు.

# ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్




వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 19 ప్రభాతవార్త**

విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి మంగళవారం ఎన్నికల సంసిద్ధత, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు, తదతరులు పాల్గొన్నారు.




పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అధికారులు

# గుంతకల్లు రెవెన్యూ కార్యాలయంలో ఓ ప్రధాన ఫెవికాల్ అధికారి బదిలీ...?

**- ఎన్నికల నిభంధనల ఉల్లంఘనంటూ ఓ ఫిర్యాదుతో బదిలీ వేటు తప్పనిసరి...?**

**- ఆ అధికారి బదిలీ ఉత్తర్వు ఆదేశాల అమలులో బదిలీపై ఉన్నతాధికారుల అయిష్టత...?**

**- ఓవైపు అలక్ష్యం... మరోవైపు నిర్లక్ష్యం... స్పష్టత లేమిగా ఉన్నతాధికారుల తీరు...?**



ఓ ఫెవికాల్ అధికారి బదిలీ పట్ల చర్చనీయాంశంగా మారిన గుంతకల్లు రెవెన్యూ కార్యాలయం ఇదే,



జిల్లా అధికార కార్యాలయం నుండి ఫెవికాల్ అధికారి బదిలీ ఉత్తర్వులు.

**గుంతకల్లు అర్బన్, మార్చి 19 ప్రభాతవార్త**

గుంతకల్లు రెవెన్యూ కార్యాలయంలో దాదాపు ఏడేళ్లకు పైగా వివిధ శాఖలలో విధులను నిర్వహిస్తున్న ఓ ఫెవికాల్ ప్రధాన అధికారి డిప్యూటీ తహశీల్దార్ బి,రాము బదిలీ ఉత్తర్వులు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రథమంగా పౌరసరఫరాల శాఖ కార్యాలయ విధులకు నియామకం కాగా అంచెలంచెలుగా గత 2019 యేడాదిలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విధుల భాధ్యతల నిర్వహణ తదుపరి కార్యాలయ డిప్యూటీ తహశీల్దార్ భాధ్యతల నిర్వహణ కొనసాగిసూ ్త ఇన్‌చార్జ్ తహశీల్దార్ నియామకం ఉత్తర్వులతో దాదాపు మూడేళ్లకు పైగా విధుల నిర్వహణ జరిగినట్లు ఆయా రికార్డులే తార్కాణాలు. కాగా సదరు భాధ్యతల నిర్వహణలో అవినీతి, అక్రమాలుతో ప్రభుత్వ ఆస్థులుగా ఉన్న ఆయా స్థలాలు, గుట్టలు సైతం భూ కబ్జాలుగా దారితీసిన తీరులో ఆయా స్థలాలు అన్యాక్రాంతంకు పరోక్షంగా సహాయ సహకారాలు అందించినటు ్ల ప్రజల బహిరంగ ఆరోపణలు ఉండటం గమనార్హం. ఈక్రమంలో అధికార పార్టీ అండదండలతో ఆయన కార్యాలయంలో ఓ నియంత పాలన చేస్తూ ఆయా ప్రభుత్వ ఆస్థుల అన్యాక్రాంతంకు అక్రమాలకు అవినీతిమయం తీరులో ఓ కుబేరుడిగా మారిన వైనం ఉందన్న విమర్శలు లేకపోలేదు. భాధితుల ఫిర్యాదుల పట్ల స్పందన కరువుగా ఆయా ఫిర్యాదుల పట్ల విచారణ చర్యలలో భాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన విధుల తీరుండటంకు నిదర్శనంగా ఆయా భాధితులు న్యాయస్థానాలను ఆశ్రయించిన వైనం లేకపోలేదు. సదరు అధికారి విధినిర్వహణ భాధ్యతలలో అక్రమార్జన దిశగా తన కిందిస్థాయి ఉద్యోగులచే కూడా తనకు వంతుపాడుతూ భాధితులకు న్యాయం అందించడంలో వారి కంటికి నలుసుగా విధులను నిర్వహించడం ఆనవాయితీగా ఉండేదని పలువురు ఆవేదనలు వ్యక్తం చేస్తున్న తీరు లేకపోలేదు. ఈక్రమంలో ఎట్టకేలకు ఎన్నికల సమరభేరి మ్రోగింది. దీంతో అధికారుల బదిలీలు అనివార్యం అన్న సంకేతాలకు ప్రస్తుతం గ్రహణం పట్టింది. భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) ఆదేశాల ఉత్తర్వుల మేరకు ఎన్నికల నిభంధనల వర్తింపుగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో పలు ఉన్నతాధికారులకు స్థానచలన చర్యలు తీసుకోవడం అనివార్యం . కాగా సదరు కార్యాలయంలో ఆయా అధికారుల బదిలీ విషయంలో సదరు జిల్లా ఎన్నికల ఉన్నతాధికారులు సైతం ఈసి ఆదేశాల ఉత్తర్వుల నిభంధనలను అతిక్రమణగా భేఖాతరు తీరులో గుంతకల్లు రెవెన్యూ కార్యాలయంలో భాధితులకు ఓ శాపంగా పరిణమించింది. సదరు అధికారిగా విధులను నిర్వహిస్తున్న ఓ ఫెవికాల్ అధికారిగా ఉన్న ఆయన బదిలీ పట్ల ఎన్నికల ఉన్నతాధికారులు మమకారంగా వ్యవహరించిన తీరుండటం భాధాకరం. సదరు అధికారుల తీరుపై రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం అధికారులకు ఓ ఫిర్యాదుగా లేఖాస్త్రం సంధించిన తీరుండటం గమనార్హం. దీంతో ఎన్నికల సంఘం అధికారుల నుండి జిల్లా అధికారుల కారా ్యలయంకు విచారణగా లేఖాస్త్రం అందినట్లు సమాచారం. సదరు లేఖా స్త్రంపై ఆఘమేఘాలుగా ఇతర ప్రాంతాలలో విధుల నిర్వహణలోని పలు అధికారులకు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ కాగా అందులో గుంతకల్లు కార్యాలయంలోని సదరు ఫెవికాల్ అధికారి బదిలీ లేమిగా ఆయన పేరు చేర్చని వైనం చోటుచేసుకుంది. ఈక్రమంలో సదరు ఫిర్యాదుదారుడు మరోమారుగా ఉన్నతాధికారులతో స ంప్రదింపులతో నిలదీసిన వైనంలో సదరు ఉద్యోగి పట్ల " మమకారం "గా మాట్లాడటమే కాకుండా మీకెందుకు ఆయనపై " కారం " అన్న తీరులో ప్రశ్నిస్తూ తమ అధికారదర్పం చూపిస్తూ ఓవైపు తమతో పాటు కిందిస్థాయి ఉద్యోగులచే చివరకు (లక్షల రూపాయలుతో పాటు తమ సొంతం అన్న తీరుగా ప్రభుత్వ స్థలాలుగా ప్లాట్లను సైతం ఇస్తామంటూ) బేరసారాలకు దిగిన వైనం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా ఆయన బదిలీ ఉత్తర్వులు మొదటగా 15వ తేదీన పుట్లూరు రెవెన్యూ కార్యాలయంకు డిప్యుటేషన్ కింద బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంకు ఎవ్వరిని నియమించక అదే పుట్లూరు కార్యాలయంలో విధులను నిర్వహిస్తున్న పి.మల్లేష్ ప్రసాద్‌ను డిప్యుటేషన్ కింద అనంతపురము అర్బన్ కార్యాలయంకు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈక్రమంలో సదరు ఉత్తర్వుల మేరకు బదిలీ కాకుండా స్థానికంగా విధుల నిర్వహణ చర్యలుగా ఉన్నతాధికారులు చోద్యం చూస్తూ ఎన్నికల సంఘం నిభంధనలను అతిక్రమణ తీరుగా వ్యవహారంలో సదరు ఫెవికాల్ అధికారి పట్ల మమకారం చూపుతూ బదిలీ పట్ల ప్రశ్నించిన వారిని విమర్శిస్తూ ఓవైపు అలక్ష్యంగాను, మరోవైపు నిర్లక్ష్యంగాను, ఇంకోవైపు స్పష్టత లేమిగా ఆయన స్థానంలో మరొకరు లేమిగా ఉన్నారని అంటూ ఎదురుదాడిగా సదరు స్థానిక ఎన్నికల అధికారి విధుల తీరుండటం పలు విమర్శలకు తావిస్తోంది. ఏదిఏమైనా గుంతకల్లు రెవెన్యూ కార్యాలయంలో సదరు ఫెవికాల్ అధికారి బదిలీ పట ్ల పట్టణంలో ఓ సంచలనంగాను, ఓ చర్చనీయాంశంగాను, ఓ వివాదస్పదంగా ఉండటం కొసమెరుపు. దీనిపై గుంతకల్లు ఆర్డీఓను ఫోనులో సమాచారం కోరగా ఎటువంటి స్పందనా లేదు.